అలంపూర్ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

• దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ఆలయంలో పట్టు వస్త్రాలతో మంత్రి కొండా సురేఖ

అలంపూర్, అక్టోబర్ 8 : రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మంత్రి కొండా సురేఖ అలంపూర్‌లోని జోగుళాంబ బాలబ్ర హ్మేశ్వరస్వామి ఆలయాలను దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు ఆలయ పాలక మండలి చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డితోపాటు పాలక మండలి సభ్యులు, ఆర్‌జేసీ రామకృష్ణ, ఏసీ శ్రీనివాసరాజు, అసిస్టెంట్ ఏసీ మధునేశ్వర్ రెడ్డి, ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బాలబ్రహ్మే శ్వరస్వామికి అభిషేకం, అమ్మవారికి అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వచనం పలికారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ నిధులచే నిర్మించిన ప్రసాద్ స్కీం పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అనంతరం తెలంగాణ టూరిజం హోటల్లో విలేకరులతో మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటా యిస్తుందన్నారు. అయితే సినీ నటుడు నాగర్జున పరువు నష్టం దావా వేశారు కదా మీరెలా స్పందిస్తారని ఓ పాత్రికేయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి ఆ విషయం కోర్టులో ఉంది కదా అంటూ మాట దాటవేశారు. అంతకు ముందు హరిత హోటల్లో మంత్రికి కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పేదలకు వరం.. సీఎం సహాయనిధి

• గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, అక్టోబర్ 8: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూ రైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్లు సుభాన్, వెంకటేశ్, కౌన్సిలర్లు నర హరిగౌడ్ పాల్గొన్నారు.

ప్రసవ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

గద్వాల అర్బన్, అక్టోబర్ 8: ఆపరేషన్లు, ప్రసవ సమయాల్లో చాలా జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో సిద్ధప్ప పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కేపీఎన్ దవా ఖానను డీఎం హెచ్‌వో బృందం సభ్యులు తనిఖీ చేశారు. సోమవారం దవాఖానలో ప్రసవ సమయంలో మరణించిన శిశువు మర ణానికి కార ణాలను అడిగి తెలుసుకొని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో దవాఖానలో ఓపీ, ఐపీ, కేస్ షీట్, డిశ్చార్జి, ల్యాబ్ రిపోర్టులు, మెడికల్ బిల్లులు తదితర విషయాలపై ఆరా తీశారు. పూర్తిస్థాయిలో విచారణ అనంతరం ఒక నివేదికను తయారు చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అంద జేయనున్నట్లు తెలిపారు. డీఎం హెచ్‌వో మాట్లాడుతూ.. దవాఖానకు రోగులు వచ్చిన సమయంలో వారికి చికిత్స చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి విషయాన్ని పొందుపర్చాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసూనరాణి, మధుసూదన్‌రెడ్డి, రామాంజనేయులు, నర్సయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీని జయప్రదం చేద్దాం

• జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులుమాదిగ

తాడిపర్తిలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు మాదిగ

గోపాల్‌పేట, అక్టోబర్ 8: జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు చెన్నకే శవులు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని తాడిపర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశమయ్యారు.మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీ ర్పును ధిక్కరించిన విధానానికి నిరసనగా.., ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా బుధవారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా రాజేందర్ మాదిగ, ఉపాధ్య క్షుడిగా సతీశ్‌మాదిగతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ గట్టుస్వామిమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పవన్ కల్యాణ్‌మాదిగ పాల్గొన్నారు.

14న దిశా సమావేశం

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: ఈనెల 14న దిశా సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి తెలిపారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో కలెక్టర్, జిల్లా అధికారులు హాజరవుతారని.. ఆయా శాఖల ద్వారా అమలవుతున్న కేంద్రం పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చే శారు. అలాగే బుధవారం కలెక్టరేట్‌లో బ తుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక, మహిళా సంఘాలు, మెప్మా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మలు సిద్ధం చేసుకుని మధ్యాహ్నం 3గంటల నుంచి సంబురాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

My name before marriage is UMA RANI M, but after my marriage has changed as PALLU GUTTA UMA please accept my name as PALLU GUTTA UMA in passport application.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-AII

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777748

రోడ్ల మరమ్మతును వేగవంతం చేయాలి

• వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి
• పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

గ్రంథాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వనపర్తి, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ): ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరే ట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వేగంగ మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, 15వ ఆర్థిక సంఘం కింద మంజూ రైన సబ్‌సెంటర్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదే శించారు. అమ్మ-ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూ రైన జీపీ భవనాలను పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. సమీక్షలో జెడ్పీ సీఈవో యాదయ్య, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవాకం కలెక్టరేట్‌లో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాలమూరు-రంగారెడ్డి, కేఎల్‌ఐ ఇతర రిజర్వాయర్ల ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికే పీఎన్ పీడీ స్టేజీలో ఉన్నవి, గడువు ముగించేలోగా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందితో సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. బొల్లారం, గోపాల్‌దిన్నె, బుద్దారం పెద్ద చెరువు భూ సేకరణతోపాటు బండరావిపాకుల నివాస కేంద్రంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులకు పునరావాస కేంద్ర సమస్యలు ఉంటే పరిష్కార మార్గాలు అన్వేషించి పరిష్కరించాలని సూచించారు. అవార్డు స్టేజీలో ఉన్నవాటిని వెంటనే అవార్డు పాస్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ రెవెన్యూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, ఇరి గేషన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పీఆర్ అధికారి మల్లయ్య పాల్గొన్నారు.

పాఠకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చే పాఠకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి సందర్శించారు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన గోవర్ధన్‌సాగర్ ముందుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రంథాలయంలో ఉన్న సదుపాయాలపై సిబ్బందితో ఆరా తీశారు. గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటర్‌నెట్ సౌకర్యం, దినపత్రికల సౌలభ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఉన్నారు.

బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ కేంద్రాన్ని సందర్శించారు. సమస్యలపై నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రంలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులను పరి శీలించారు. ఇప్పటి వరకు 1,980 కేసులు నమోదు కాగా.. వాటిలో 1,860 పరిష్కరించినట్లు చెప్పారు. 120 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ముగ్గురు ఆశ్రయం అవసరం పొందుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పంపిణీ చేస్తున్న సైన్స్ కిట్లును పరి శీలించి వాటి సమాచారం తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మయ్య, ఆర్డీఎస్ అధ్యక్షుడు చిన్నమ్మ థామస్, సంరక్షణ అధికారి రాంబాబు, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, సీఏ కవిత ఇతరులు ఉన్నారు.

ఎంపీ మల్లురవికి సమస్యలపై వినతి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

పాన్‌గల్, అక్టోబర్ 8: స్పెషల్ ఎడ్యుకేషనల్ సెకండరీ గ్రేడ్ టీచర్ డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు ఆర్‌సీఐ(రీహబ్లిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) సర్టిఫికెట్ల విషయమై మంగళవారం నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవిని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆర్‌సీఐ సర్టిఫి కెట్లకోసం తాము గతంలో దరఖాస్తు చేసుకున్నామని, డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ల సమయానికి రాకపోవడంతో తాము ఉద్యోగాన్ని కోల్పోయే అవకాశం ఉందని, ఎంపీ మల్లురవి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డికి సమస్యను వివరించారు. కార్యక్రమంలో గోపాల్, కార్తీక్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

జములమ్మను దర్శించుకుంటున్న నాయకులు

మల్దకల్, అక్టోబర్ 8: మండలంలోని నీలిపల్లిలో మంగళవారం జములమ్మ, పరశురా ము విగ్రహాల ప్రతిష్ఠాపన కార్య క్రమాలను అర్చకులు రమేషాచారి, వెంకోబాచారి, ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు ప్రత్యేక హోమాలు చేశారు. గ్రామప్రజలు ఉదయం నుంచే అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లిం చుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతర సందడి నెలకొంది. స్వామి, అమ్మవారిని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు, కార్యకర్తలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ శాలువాతో సత్కరించారు.

జవాన్‌పై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

ధరూరు, అక్టోబర్ 8: సోమవారం రాత్రి రేవులపల్లిలో జానకి, కుటుంబ సభ్యులు బతుకమ్మ సంబురాల్లో భాగంగా సౌండ్‌సిస్టమ్ పాటలతో సందడి చేశారు. ఈక్రమంలో అదే గ్రామానికి చెందిన యువకుడు కృష్ణవర్ధన్‌రెడ్డి గొడవకు దిగి జానకి అల్లుడైన మణివర్ధన్(ఆర్మీ జవాన్)ను కత్తితో పొడిచాడు. దీంతో ఆర్మీ జవాన్‌కు రక్త గాయమైంది. జానకి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అబ్దుల్‌షుకూరు తెలిపారు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ భరోసా

• అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, అక్టోబర్ 8 : కార్పొరేట్ దవా ఖనల్లో శస్త్రచికిత్స చేయిం చుకునే కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ భరోసా కల్పిస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం కర్నూల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అయిజ మండలంలోని పులికల్‌కు చెందిన తిమ్మప్ప శస్త్రచికిత్స కోసం రూ.13,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రఘురెడ్డి, బుడ్డన్న, భీమేశ్, శ్రీనివాసులు, వీరన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన ఎమ్మెల్యే విజయుడు

వడ్డేపల్లి, అక్టోబర్ 8 : బొలెరో బోల్తాపడి తిమ్మాజిపల్లెకు చెందిన జ్ఞానవంతుడు, జమ్మన్న మృతి చెందిన విషయం తెలిసిందే. వీరి అంత్యక్రియలు మంగళవారం గ్రామంలో నిర్వహించగా ఎమ్మెల్యే విజయుడు వారి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశాడు. అందుకు ముందు ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తులు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని వారి కుటుంబాలను ప్రభుత్వం తర పున ఆదుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

వైద్యులు అందుబాటులో ఉండాలి

• జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ సంతోష్

అలంపూర్, అక్టోబర్ 8 : వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. మంగళవారం అలంపూర్ ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి వార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మందులు అన్నింటినీ గందరగోళంగా కాకుండా ఆర్డర్ పద్ధతిలో అమర్చాలని సూచించారు. అదే విధంగా దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సరస్వతి, వైద్యులు లక్ష్మమ్మ, ఫణీంద్రతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పల్లయ్య

అయిజ, అక్టోబర్ 8 : జిల్లాలో ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, భూములు అన్యా క్రాంతం కాకుండా పరిరక్షించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ నారాయణను బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య కోరారు. మం గళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరే ట్‌లో ప్రభుత్వ భూ ముల పరిరక్షణ, భూ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ ఆయన వినతి పత్రం అందజేశారు. జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, కొందరు స్వార్థపరులు ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మార్చుకునే పనిలో ఉన్నారని, ప్రభుత్వ భూములు కాపాడడంతోపాటు భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు.

ఉన్నత ఆశయాలతో జీవితంలో రాణించాలి

• వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: క్రమశిక్షణతో ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేస్తే జీవితంలో రాణించవచ్చని ఎస్పీ గిరిధర్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ సమావేశ మందిరంలో పోలీస్ శాఖ అధికారులకు ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రేమ, ఆకర్షణ, కౌమార దశల తేడా తెలియక మోసపోయి ఆత్మ హత్య చేసుకోవడం, సినిమాలు చూసి ప్రభావం కావడం.. సినిమాలు.. జీవితం వేరని అర్థం కాకపోవడంతో జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సమాజంలో బాలకలకు మహిళ రక్షణ గురించి అవగా హనతోనే మార్పు చేయవచ్చనే సదుద్దే శతో ఒక్క రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, శ్రామిక వికాస కేంద్రం నిర్వా హకులు లక్ష్మణరావు, సీఐ నాగ భుషణరావు, రాంబాబు, రవిపాల్, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

నీట్ ప్రతిభా విద్యార్థులకు సన్మానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: నీట్ జాతీయస్థాయిలో ప్రతిభచాటి మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులను ఫ్యామిలీ మిత్ర బృందం సంఘం, మాదిగ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా సన్మానించారు. మెడిసిన్ సీటు సాధించిన అఖిల్, వర్షిత, శశికిరణ్, అక్షయ్, వికాస్ తోపాటు తల్లిదండ్రులను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఉన్నత చదువులో రాణించి భవిష్య త్‌లో పేదవారికి సేవలందించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో ఫ్యామిలీమిత్ర మండల సభ్యులు బలరాం, కుమార్, వంశీ, వెంకటేశ్, కుర్మయ్య, రాము, మోహన్‌మాదిగ, జాగృతి నాయకులు వెంకటేశ్, వెంకటస్వామి, శ్రీను, మురళి, బాలయ్య, రత్నం, ఎల్లయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.

విద్యార్థులను సన్మానిస్తున్న సంఘాల నాయకులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: దసరా పండుగులోగా జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్లరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు జీవో 51ని సవరించి వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం ఏవో భానుప్రసాద్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అలాగే కార్యక్రమంలో నాయకులు రాము, మధు, రాములు, అధ్యక్షుడు హనుమంతునాయక్, పుష్ప, శ్రీను, తదితరులు ఉన్నారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అని సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పాలస్తీనాపై దాడులు ఆపాలని సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోపాలకృష్ణ, రమేశ్, సీపీఎం నాయకులు మండ్లరాజు, కుర్మయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

ధనలక్ష్మీదేవిగా జములమ్మ అమ్మవారు

• రూ.6,66,666 లక్షలతో అలంకరణ

ధనలక్ష్మీదేవి అలంకరణలో జములమ్మ అమ్మవారు

గద్వాల రూరల్, అక్టోబర్ 8: నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ అమ్మవారు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పూలతో అలంకరించారు. ఆరో రోజు మంగళవారం అమ్మవారిని ధనలక్ష్మీదేవి అలంకణలో(రూ.6,66,666) అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఈవో పురేందర్ కుమార్, సిబ్బంది మురళీధర్‌రెడ్డి, రవి ప్రకాశ్, రాజలింగం, అర్చకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులకు భంగం కలిగించొద్దు

కాకులారం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

గద్వాల రూరల్, అక్టోబర్ 8: బాలల హక్కులకు భంగం కలిగించకూడదని జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహ, జిల్లా ఇన్‌చార్జి సంక్షేమాధికారిని సుజాత అన్నారు. మంగళవారం మండలంలోని సంగాల, కాకులారంలో బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం బాలల సంరక్షణపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీపీడీవో వెంకటే శ్వరి, సూపర్ వైజర్ సునీతమ్మ తదితరులు పాలొల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

మల్దకల్, అక్టోబర్ 8: బాలల హక్కులను పరిరక్షించాలని పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేశ్ పేర్కొన్నారు. మండలంలోని కుర్తిరావుల చెర్వులో మంగళవారం మహిళా, శిశుసం క్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజ రైన ఆయన మాట్లాడారు. బాలల పరిరక్షణ కమిటీ అనేది గ్రామ, మండల, జిల్లాలో కొంతమంది వ్యక్తులతో ఏర్పడే బృందమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్, కైలాశ్ సత్యార్థి ఫౌండేషన్ ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీదేవి, ఎలి శమ్మ, ఆశ కార్యకర్తలు సరిత, శాంతకుమారి గ్రామస్తులు పాల్గొన్నారు.

వనపర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో బతుకమ్మ సంబురాలు

వనపర్తి టౌన్,అక్టోబర్ 8: వనపర్తి బస్టాండ్ ఆవరణ, డిపోలో మంగళవారం ఆర్టీసీ మహిళా కార్మికులు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే బతుకుని.. తెలంగాణ ఏర్పడ్డాక బతుకమ్మ పండగను అధికారికంగా జరుపుకొంటున్నామని.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని పేర్కొన్నారు. అందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెలగాలని ఆకాంక్షించారు. మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి గౌరవమ్మను తయారు చేసి ఆడి పాడారు. వేడుకల్లో సహాయ మేనేజర్ దేవేందర్, ట్రాఫిక్ ఇన్‌చార్జి బాల్‌రెడ్డి, కృష్ణ, వీవీ మూర్తి, దేవిస్వామి, మెకానిక్ రమేశ్, కృష్ణ, వెంకటేశ్, కేఆర్ కుమార్ పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, అక్టోబర్ 8: మండలంలోని ఆలూరు అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఇందువాసి సెక్టార్ సూపర్ వైజర్ వాసంతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు తీరొక్కపూలతో బతుకమ్మను తయారు చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. కార్యక్రమంలో బోయలగూడెం, ఇందువాసి, లింగాపురం, రాయాపురం, తారాపురం, వాయిల్‌కుంట తండా, బింగి దొడ్డితండా, నల్లగట్టు తండాల అంగన్‌వాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో..

వనపర్తి బస్టాండ్‌లో బతుకమ్మ వేడుకల్లో ఆర్టీసీ కార్మికులు

వనపర్తిలో కోలాటం వేస్తున్న ఆర్టీసీ మహిళా కార్మికులు

బతుకమ్మతో చిన్నారి